# గొంగళి పురుగు

అలపర్తి రామకృష్ణ

పురుషోత్తమరావు స్టేషన్‌కు బయల్దేరాడు.

గుమ్మం దగ్గరకు రాగానే తుమ్మొచ్చింది.

వెంటనే ఆగిపోయాడు.

పురుషోత్తమరావుకు పట్టింపులెక్కువ. బ్రతుకు భయం ఎక్కువ.

లోపలికి వొచ్చి కూర్చోగానే వరుసగా పదిసార్లు తుమ్మాడు.

ఆరోజు అన్నీ అపశ్రుతులే!

ఉదయం నిద్రలేవగానే తలకి కిటికీ చెక్క కొట్టుకుని



బొప్పికట్టింది.

పూజ చేసేటప్పుడు దేవుడికి పూలు పెట్టబోతుంటే అవి జారి కిందపడ్డాయి. కాఫీ కలుపుకుందామనుకుంటే పాలు పిల్లి తాగేసింది. విడిచేసిన బనీను, డ్రాయరు వుతుక్కుందామనుకుంటే చేతుల్లోంచి బట్టల సబ్బు జారి డ్రైనేజి తూములోకి జారిపోయి మళ్లీ దొరకలేదు. ఇస్త్రీ చొక్కా తొడుక్కుంటుంటే రెండు గుండీలు వూడిపోయాయి.

అతను వాళ్లమ్మ కదుపులోనుంచి బయటపడగానే ఏడవటానికి బదులు వో తుమ్ము తుమ్మేసి మెలికలు తిరిగిపోయాడట. అందరినీ కంగారు పెట్టేసాడు.

అప్పటి నుండి అనారోగ్యం తోబుట్టువులా అతన్ని అంటిపెట్టుకువుంది. చిన్నప్పుడు న్యుమోనియా వచ్చింది. ఆరేళ్లప్పుడు టైఫాయిడ్ వచ్చి పీల్చి పిప్పిచేసింది. పదహారేళ్లకు 'హైడ్రోసిల్' వచ్చి అసహ్యంగా అన్పించడంతో ఆపరేషన్ చేయించుకున్నాడు. పాతికేళ్లురాగానే 'టి.బి' ఎటాక్ అయ్యింది.

ఈ రోగాలకు తోడు మనిషికి అన్నీ నయాలే! అనుమానాలే!


చేతిమీద గడ్డలేచి తగ్గకపోతే కాన్సర్ వొచ్చిందేమోనని భయపడి బిగదీసుకుపోతాడు. వారంరోజులు జ్వరం తలిగితే టైఫాయిడ్ వచ్చి పడిందని మథనపడతాడు. తెల్లవారు ఝామువదగ్గువొస్తే టి.బి ఎటాక్ అయ్యిందని తల్లిడిల్లిపోతాడు. తల నొప్పి వొస్తే 'బి.పి' వొచ్చిందని హైరానా పడతాడు. పత్రికల్లో 'ఎయిడ్స్' వ్యాధి గురించి చదివి, తనకు రోగ నిరోధకశక్తి లేదని, తన శరీరంలోని తెల్లకణాలు క్షీణించి పోయాయని బాధపడతాడు.

ఎప్పుడూ ఏవొక టాబ్లెట్స్ మింగుతూ వుంటాడు. డాక్టర్లు చెప్పినవి, చెప్పనివి పుస్తకాలలో చదివినవి కొనుక్కుని స్వంతవైద్యం కూడ మొదలుపెట్టాడు. వొక్కోసారి టాబ్లెట్ వేసుకున్నాక ఎలర్జీ వచ్చినట్లు ఫీలవుతాడు. అశాంతిగా అటూ ఇటూ తిరుగుతుంటాడు.


నైట్‌డ్యూటీ లేనప్పుడు రాత్రిపూట యింట్లోవున్నాడంటే పదిసార్లు నిద్రలేచి తలుపు గడియ వేసుకున్నానో, లేదోనని అనుమానపడి తలుపు దగ్గరకొచ్చి చూస్తుంటాడు.

ఇంత పిరికి మనిషికి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం ఎలా వొచ్చిందనే అనుమానం రాకపోదు. అంటే పురుషోత్తమరావులందరూ ధైర్యవంతులై వుండాలని రూలెక్కడాలేదు. అలాగని పురుషోత్తమరావు పేరున్న వాళ్ళంతా పిరికివాళ్ళని కాదు.

వోసారి ఆ వూరికి దగ్గర్లో వున్న అడవుల్లో నక్సలైట్లు మకాంవేసారని యస్.పి గార్కి 'టిప్' అందింది. హుటాహుటిన పోలీసుబృందం ఆ ప్రాంతాన్ని గాలించడం మొదలుపెట్టింది. ఆ బృందంలో మన పురుషోత్తమరావు కూడా వున్నాడు.



## కథ వెనుక కథ



కొన్ని నవలలు చదివినవే మళ్లీ మళ్లీ చదవడం అలవాటు. 'చివరకు మిగిలేది', మైదానం, అసమర్థుని జీవయాత్ర మొదలైన నవలలు ఎన్నిసార్లు చదివానో! గోపీచంద్ 'అసమర్థుని జీవయాత్ర' చదివినప్పుడల్లా వొళ్లు జలదరిస్తుంది. ఒక్క విదిలింపుతో ఒంటరితనాన్ని బద్ధకాన్ని వదిలించుకుని సంఘంలోకి వొచ్చి పడతాను. నన్ను మినహాయించుకుని సొసైటీని చూడడం మానేస్తాను. కొన్నికొన్ని విషయాల్లో క్షణాల్లో నిర్ణయాలు తీసుకోక పోవడంతో ఎదురైన చేదు అనుభవాలు, దూరమైన మధురిమలు గుర్తుకు వచ్చినప్పుడల్లా ఇదిగో ఇలాంటి కథలే కలంలో కదం తొక్కుతుంటాయి. శ్రీశ్రీ, తిలక్ కవిత్వం, చలం, గోపీచంద్, చెకోవ్, కిషన్‌చందర్ రచనలు, బాపు బొమ్మలు, సరదాగా నవ్వించే స్నేహితులంటే ఇష్టం.

ఇప్పటివరకూ వివిధ ప్రముఖ పత్రికల్లో ఓ యాభై కథలకు పైగా ప్రచురింపబడ్డాయి. ఆంధ్రజ్యోతి దినపత్రికలో కొన్ని రాజకీయ వ్యాసాలు ప్రచురింపబడ్డాయి. ఇంతకు ముందు 'సన్‌ఫ్లవర్' అనే కథ ఆంధ్రభూమి వారపత్రికలో ప్రచురింపబడింది.

సచివాలయంలోని పురపాలకశాఖలో అసిస్టెంటు సెక్షన్ ఆఫీసర్‌గా ఉద్యోగం.

—అలపర్తి రామకృష్ణ

అతన్ని తూర్పు దిక్కున వెతకమని ఆర్డరువేసి మరో దిక్కుకి వెళ్ళిపోయాడు యస్.ఐ.

చేతిలో తుపాకి వున్నా ముచ్చెమటలు పోశాయి.

అడుగు ముందుకు వెయ్యాలంటే భయమేసింది.

పక్షుల కూతలు, ఆకుల గలగలలు అతన్ని భయపెట్టాయి. ఏ జంతువన్నా వచ్చి మీద పడుతుందేమోనని వొణికి పోయాడు.

పాడుపడిన దేవాలయం దగ్గరకొచ్చి అక్కడ ఎవ్వరూ లేరని నిర్ధారణ కొచ్చాక స్థిమితంగా కూర్చున్నాడు.

అంతలోనే వొకతను రొప్పుకుంటూ ఆ దేవాలయంలో దూరేడు. అతని చేతిలోకూడా తుపాకి వుంది.

పురుషోత్తమరావు గతుక్కుమన్నాడు అతన్ని చూసి. చలి జ్వరం వొచ్చినట్లు గడ, గడ వొణికి పోయాడు.

చేతిలోనుంచి తుపాకి జారికింద పడింది.

నక్సలైట్ నిబ్బరంగా నవ్వేడు.

పురుషోత్తమరావు వైపు తుపాకీ గురి పెట్టాడు.

మరో క్షణంలో ఏమనుకున్నాడో ఏమో తుపాకి కిందకు దించేశాడు.

"నీలాంటి పిరికి పందలను చంపడం నాకే అవమానం" అనేసి అక్కడ నుంచి మరోవైపుకి వెళ్ళిపోయాడు.

తను ఎప్పుడు చనిపోతాడో తెలియదుగాని, ప్రతిక్షణం చనిపోతూనే వున్నాననుకున్నాడు పురుషోత్తమరావు. తను న్యాయంగా బతికిన క్షణాలేవో గుర్తుకు రాలేదు అతనికి.

ఆ సంగతి డిపార్టుమెంటులో ఎవ్వరికీ చెప్పుకోలేదతను.

తుమ్ములు తగ్గాయి.

కలుగులోని ఎలుకలా బయటకురాలేదు. ఇంటి లోపలే అటూ, ఇటూ తిరుగుతూ వుండిపోయాడు.

ఇంటి ముందు రిక్షా ఆగిన శబ్దం విన్పించడంతో గుమ్మం దగ్గర కొచ్చాడు.

సూట్‌కేసు తీసుకుని మంజుల సరాసరి యింట్లోకి వొచ్చింది.

"స్టేషన్‌కు బయల్దేరుదామనుకుంటుంటే నువ్వే వొచ్చేశావు" అన్నాడు పురుషోత్తమరావు ముఖానికి చిరునవ్వు పులుముకుంటూ.

'ఏ స్టేషనుకు? మీ పోలీస్ స్టేషనుకా? రైల్వే స్టేషనుకా?" అంది మంజుల నవ్వుతూ.

"అదిగో బాత్‌రూము అటు పక్కనుంది. ముందు వెళ్ళి స్నానం చేసిరా. తర్వాత తీరిగ్గా కబుర్లు చెప్పుకుందాం!" అన్నాడతను.

సూట్‌కేసులోనుంచి బట్టలు తీసుకుని బాత్‌రూముకు వెళ్ళింది మంజుల.

ఆమె తిరిగొచ్చేసరికి పొగలు కక్కే కాఫీ తయారు చేశాడు.

"ఇంకా ఎన్నాళ్ళీ బ్రహ్మచారి బతుకు?" అంది మంజుల కాఫీ కప్పు అందుకుంటూ.

ఆమె వైపు తదేకంగా చూశాడు.

వానలో తడిసిన ఎర్రగులాబీలా వుందామె.

మంజులకు ముప్పై ఏళ్ళుంటాయి. అందమైన ఆకృతి ఆమెది. కలువల్లాంటి కళ్ళూ, మందారాల్లాంటి బుగ్గలూ, బరువైన చనుకట్టు సన్నని నడుము, మొహానికి పౌడరు అద్దుకోకపోయినా కళగానే వుంటుంది.

పురుషోత్తమరావు జీవితంలో కూడా ప్రేమ ఘట్టాలు చోటుచేసుకున్నాయి.

మంజుల వాళ్ళది, పురుషోత్తమరావు యిల్లు పక్కపక్కనే. చిన్నప్పటి నుంచి కలిసిమెలిసి తిరిగేవాళ్ళు. మంజులతో కలిసి గచ్చకాయలూ, వామనగుంటలూ, చింతపిక్కలు, చెమ్మచెక్కా, జంగిళ్ళమ్మా జంగిళ్ళా, కాళా గజ్జా కంకాళమ్మా ఆడేవాడు. 'పరమ పద సోపాన పటం' ముందుకూర్చుని గంటల కొద్దీ కాలక్షేపం చేసేవాళ్ళు. మంజుల ఎప్పుడూ 'నిచ్చెన' వున్న గళ్ళలోకి వచ్చేది పురుషోత్తమరావు మాత్రం ఎప్పుడూ 'పాముల' నోట్లో పడిపోటం చివరిలోకి వెళ్ళేవాడు.

అతనికి ఇరవయ్యేళ్ళు వొచ్చేసరికి మంజులను ప్రేమిస్తున్నానని తెలుసుకున్నాడు.

ఇంట్లో అందరూ ఎడ్లబండి కట్టుకుని పొన్నూరు తిరుణాలకు వెళ్ళారు. కడుపులోనెప్పిగా వుందని మంజుల ఎగ్గొట్టేసింది. పురుషోత్తమరావుకి దుమ్ములోగాని, జనసమ్మర్దంలోగాని తిరిగితే విపరీతంగా తుమ్ములు వస్తాయి. అతను ఆ వొంకతో వెళ్ళలేదు.

అతను వొంటరిగా యింట్లో వుండటం చూసి గిన్నెలో గారెలతో సహా వొచ్చి అతని ఒళ్ళోవాలింది.



## సర్వస్వం

సైకిల్ తొక్కుతూ మరో సైకిల్‌ను కూడా తొక్కు వెళ్తున్న సుబ్బారావుని అడిగాడు అప్పారావు "ఎక్కడిదా సైకిల్?"

"ఊరి బయట నా ప్రియురాలు నా సర్వస్వం నీదే అంది. వెంటనే సైకిల్ తీసుకొచ్చేశా" అన్నాడు సుబ్బారావు.

సిరిసిల్లా రషీద్ ఇష్టాక్ (జంగంపల్లి)

జబ్బు చేస్తుందేమోనని అనుమానపడుతూనే ఆ గారెలన్నీ తినేశాడు. అతను తింటూన్నంతసేపు అతని భుజం మీద వాలి ప్రేమగా అతని మొహంలోకి చూస్తూ వుండిపోయిందామె.

"మన పెళ్ళి విషయం కదపవే మీ అమ్మ నాన్నల దగ్గర" అడిగిందామె.

"నువ్వు చెప్పరాదూ! నాకు పెళ్ళి విషయాలు పెద్దవాళ్ళతో మాట్లాడాలంటే సిగ్గు" అన్నాడతను.

"ఆడపిల్లలా సిగ్గుపడతావేం? నీకు పోలీసు ఉద్యోగం కూడా వొచ్చింది. హాయిగా మనిద్దరం వేరే వూళ్ళో చిలకా, గోరింకల్లా ఉండొచ్చు".

అంతలోనే అతనికి దగ్గుతెర వొచ్చింది. ఉంగలుగా చుట్టుకు పోయాడు.

మంచినీళ్ళు తెచ్చి యిచ్చింది మంజుల.

ఆ నీళ్ళుకూడా తాగలేకపోయాడు.

వో గంటగ్గాని దగ్గుతగ్గలేదు.

అప్పుడే వో నిర్ణయానికి వొచ్చేసేడు తను.

"మంజూ! నువ్వుమరొకరి నెవ్వరినైనా చేసుకుని సుఖపడు.

నా బతుకంతా రోగాలమయం. టి.బి ఎటాకయ్యిందనుకుంటాను. నేను ఇంకా ఎంతోకాలం బతకను. ఈ రోగిష్టివాడిని చేసుకుని నువ్వేం సుఖపడతావ్?"!

"అవేం మాటలు బావా! మంచి డాక్టరుకు చూపించుకుంటే ఎంతటి జబ్బయినా ఈ రోజుల్లో నయమవుతుంది. నువ్వు లేనిపోని అనుమానాలతో, భయాలతో బతుకు చీకటి మయం చేసుకోకు" అంది మంజుల.

అతను మాత్రం ఎంత ప్రాధేయపడినా తన నిర్ణయం

తెలుసా?

సత్యమూర్తి



## వ్యాసపీఠం

# షావుకారు—మానసిక పూజ


“ఎవడు దురాచారపరుడైనా అనన్యభావంతో నాకు భక్తుడై నన్ను పూజిస్తాడో అతణ్ణి నేను సాధువుగానే భావిస్తాను” అన్నాడు గీతలో శ్రీ కృష్ణ భగవానుడు.

అంటే ఆ దురాచారపరుడు పూర్తిగా సాధువు కాలేదన్నమాట. కృష్ణ భగవానుడు అతణ్ని సాధువుగా భావిస్తానని లోకానికి చాటడంలో ఆయన ఉద్దేశ్యమేమిటి?

ఆ దురాచారి బాహ్య ప్రవర్తనలో, క్రియలో ఏదైనా లోపమున్నంత మాత్రాన అతడు సాధువుకాకపోడు. ఎందుచేతనంటే అతడు అంతరంగంలో అనన్యభావంతో భగవంతుణ్ని భజిస్తున్నాడు కాబట్టి. అతనికి భగవంతుని గుణం, ప్రభావం, స్వరూపం, నామం వీటి మీద దృఢమైన భక్తి విశ్వాసాలున్నాయి. పతిత పావనుడు, పరమ దయాళువు, వాసుదేవుడే నా ఇష్టదైవము. ఆయన నా పాపాలను సమూలంగా నాశనం చేయగలడన్న అనన్యభావం అతనికి ఉన్నది.

ఒక పెద్ద మనిషితో ఒకనికి ఎన్నో ఏండ్ల నుంచి పరిచయముంది. ఆ పెద్దమనిషి ఒకనాటి రాత్రి వేశ్యాగృహంనుంచి బైటికి రావడం చూచాడతని మిత్రుడు. ఇతడేమో పెద్ద మనిషి, సజ్జనుడను కొన్నాను. పొరపడ్డాను. ఇతడు ఇంతటి అవినీతి పరుడా?” అనుకొని విస్తుపోతాడు అతని మిత్రుడు.

ఇంకొకడున్నాడు. అతడు మహాపాపి అని చాలాకాలం నుంచి తెలుసు. ఆ పాపి



ఒకనాడు గంగలో స్నానంచేసి, ఒడ్డున కూర్చొని జపం చేసుకోవడం చూసి “ఇతడు సద్వర్తనుడయ్యా”డని శ్లాఘిస్తాడతని పరిచితుడు.

ఆ పెద్ద మనిషి ఏ కారణంతో వేశ్యాగృహానికి వెళ్లాడో, ఆమె బుద్ధిని మార్చడానికి వెళ్లాడో ఏమో అన్న భావం ఆ చూచినవానికి కలుగదు.

మనిషి దృష్టి ఆచరణ మీద పడుతుంది. కాని, భావం మీద పడదు. మనసుకు మలినం అంటితే అది అతని భావానికీ, మాటకు కూడా అంటుతుంది.

భగవంతుని దృష్టి మనుష్యుని భావం మీద పడుతుంది. కాని, అతని ఆచరణమీద పడదు. భగవంతుడు భావగ్రాహి. అందుచేతనే అన్నారు ఋషులు “భావగ్రాహీ జనార్దన” అని.

వల్లభాచార్యులవారి వద్దకు షావుకారు వెళ్ళి “స్వామీ! నేను పేదవాణ్ణి కృష్ణపరమాత్మను పూజించే సులభోపాయం చెప్పం”డని ప్రాధేయపడ్డాడు. వల్లభస్వామి ఆ వర్తకుడు చాలా లుబ్ధుడని గ్రహించాడు. కానీ, అతని భక్తి శ్రద్ధలను మెచ్చుకొన్నాడు. ద్వాదశాక్షరి మంత్రం ఉపదేశించి “ఓ వ్యాపారీ! నీవు పూజించేటప్పుడు అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, గంధం, ముక్తాఫలం, పుష్పం, మాల, ధూపం, దీపం, నైవేద్యం మొదలైనవాటిని మనసులోనే సమర్పించు. ఆ వస్తువు లేవీ నీవు పూజకు తేనవసరం లేదు. నీకే మాత్రం ఖర్చుండదు” అని మానసిక పూజచేసే విధానం చెప్పాడు.

ఈ విధమైన పూజ వర్తకుడికి బాగా నచ్చింది. ఇంటికి వెళ్లి నాటినుంచి ద్వాదశాక్షరి జపిస్తూమానసిక పూజ మొదలుపెట్టాడు. దుకాణంలో కూర్చున్నప్పుడు, నడిచేటప్పుడు అన్నివేళలా పైసా ఖర్చులేకుండా కొన్నేండ్లపాటు మానసిక పూజ చేశాడు వర్తకుడు.

ఒకనాడు వర్తకుడు శ్రీ కృష్ణునికి మానసికంగా నైవేద్యం పెట్టడానికి తాను ఆవుపాలు తెచ్చినట్లుగాను, ఆ పాలల్లో కలపడానికి చక్కెర తెచ్చినట్లుగాను భావించాడు. ఆ తెచ్చిన చక్కెర అతని దృష్టికి అధికంగా కనిపించింది. “ఇంత చక్కెర ఎందుకు?” అనుకొన్నాడు. అసలే అతడు పిసినిగొట్టు— వర్తకుడు. లోభిగుణం ఎక్కడికి పోతుంది? ప్రాణంతోపాటే అదీ వర్తిస్తుంది. ఆ పళ్లెంలో ఉన్న చక్కెర కొంతతీసి వేద్దామనుకొంటున్నాడు వర్తకుడు. నిజానికి అక్కడ పాలూలేవు— చక్కెరా లేదు. అన్నీ అతని మానసిక కల్పనలే. కాని, అతడు అనన్యభక్తితో పూజాద్రవ్యాలన్నీ అక్కడ ప్రత్యక్షంగా ఉన్నట్లు భావిస్తున్నాడు.

శ్రీ కృష్ణభగవానుడు ఆ వర్తకుని అనుగ్రహించాడు. అతడు పన్నెండేండ్లు మానసిక పూజచేశాడు. అతనిభావం ఎల్లవేళల తన మీద, తనకు సమర్పిస్తున్న పూజాద్రవ్యాల మీదనే ఉంది. అతని అనన్యభక్తికి ప్రసన్నుడై కృష్ణభగవానుడు అతనికి దర్శనమివ్వదలిచాడు.

వర్తకుడు పళ్లెంలోని చక్కెరను తీయబోతుండగా శ్రీకృష్ణుడు ప్రత్యక్షమై చప్పున అతని చేయిపట్టుకొని “పాలల్లో చక్కెర కాస్త ఎక్కువైతేనేమి? నీకొక్క పైసా కూడా ఖర్చుకాలేదు కదా!” అన్నాడు చిరునవ్వు నవ్వుతూ.

భగవంతుని హస్తస్పర్శకు వర్తకుడు మహాసాధువవడమేకాదు— పరమ భక్తాగ్రేసరుడయ్యాడు. *

మార్చుకోలేదు.

నెలతిరక్కముందే ఉద్యోగంలో చేరడానికి ఆ వూరు విడిచిపెట్టాడు.

మంజులకు మరొకరితో వివాహమయ్యింది.

పదేళ్ళు తిరిగేసరికి పసుపు, కుంకుమ పోగొట్టుక్కుని పిల్లాపీచు లేకుండా పుట్టింటికి చేరింది మంజుల.

“నా ఉత్తరం పూర్తిగా చదివేవా? ఏం నిర్ణయం తీసుకున్నావ్?” కాఫీ కప్పు అతనికి యిచ్చేస్తూ అడిగింది మంజుల.

“ముప్పై అయిదేళ్ళు వొస్తే యిప్పుడేం పెళ్ళి నాకు?”

“అప్పుడే ముసలాడివి అయిపోయావా” అంది నవ్వుతూ.

“నా ఆరోగ్యం అంతంతమాత్రం. పెళ్ళి చేసుకొని ఇంకొకరిని యిబ్బంది పెట్టడం ఎందుకు?”

“నీ పిచ్చి పిచ్చి ఆలోచనలతోనే అప్పుడు నా బ్రతుకు నరకం చేశావ్! రోగం, రోగం అంటూనే నువ్వు నిక్షేపంగా వున్నావు. ఆరోగ్యంగా గుండ్రాయిలా వున్న మా ఆయన చెప్పాపెట్టకుండా చావుతో రహస్యంగా రాజీ పడ్డాడు. మనకు బ్రతికినన్నాళ్ళూ చావుతో సంఘర్షణ తప్పదు. అంతమాత్రం చేత మనం సుఖాలు వొదులుకుని ముక్కుమూసుకుని కూర్చుంటామా!” అంది ఆవేశంగా.

మౌనంగా వుండి పోయాడు పురుషోత్తమరావు.

ఆ సాయంత్రం ఆమె వాళ్ళ అన్నయ్య వాళ్ళింటికి వెళ్ళకుండా అక్కడ తిష్టవేయడంతో తత్తరపడ్డాడు అతను. వాళ్ళ అన్నయ్య వూరు అక్కడికి దగ్గరే.

జోల




# అన్నీ మామగారివే అయితే ఎలా?

ఒకసారి మా వుమెన్స్ కళాశాల అమ్మాయిలంతా కలసి జూలాజికల్ టూర్‌కని వెళ్లాం. అందరం మద్రాస్ చేరుకున్నాం. మద్రాసులో లైట్ హౌస్ ఇంకా ఇతర ప్రదేశాలు చూసి తిరిగి మా బసకు చేరుకున్నాం.

మరునాటి ఉదయం ఎనిమిది గంటలకు మళ్లీ బయలుదేరాం. చూడాల్సిన ప్రాంతాలు ఒక్కొక్కటే చూస్తూ మధ్యలో డ్రయివర్‌ని ఆపమని చెప్పాం. ఓ పక్కగా తీసుకెళ్లి ఆపాడు డ్రయివర్. అందరం దిగి షాపింగ్‌కి వెళ్లాం. కొంతమంది ఓ వైపు షాపింగ్ చేస్తున్నారు. మా బాచ్ వాళ్లం కావలసినవన్నీ కొనుక్కున్నాం. మిగిలిన వాళ్ల పని ఇంకా పూర్తికాలేదని ఓ చోట నిల్చున్నాం. ఆ లొకాలిటీ చాలా బావుంది.

అక్కడే వున్న ఓ ఇల్లు చూపించి 'ఈ ఇల్లు చాలా బావుంది కదా' అంది మా ఫ్రెండ్. నాకో సరదా అలవాటుంది. అదేంటంటే ప్రతిదాన్ని 'ఆ అది మామామగారిదోయ్' అని అనడం. మా ఫ్రెండ్ ఆ ఇంటిని చూపించి అలా




అనగానే అలవాటు ప్రకారం 'ఆ ఆ ఇల్లు మా మామగారిదోయ్' అన్నాను. అందరూ సరదాగా నవ్వేసారు. జోక్స్ వేసుకుంటూ మేమంతా అక్కడ అల్లరి చేస్తుంటే అంతలో తలుపు తీసుకుని ఆ ఇంట్లోంచి ఓ యువకుడు బయటకు వచ్చాడు.

"మీరు ఆంధ్రానుండి వచ్చారా" అని అడిగాడు మమ్మల్ని. క్షణంపాటు కంగారుపడి తేరుకున్నాం. అది మద్రాస్ కాబట్టి అక్కడ తెలుగు మాట్లాడే వాళ్లని చూసేటప్పటికి మా కెంతో ఆనందం కలిగింది.

మేం ఎక్కడ్నుంచి వచ్చింది కాలేజీ, చదువు, మా పేర్లు మొదలయిన వివరాలన్నీ చెప్పాం. మమ్మల్నందర్నీ అతను ఇంటికి ఆహ్వానించాడు. వాళ్ల బామ్మగారిని పరిచయం చేసాడు. ఆవిడ మమ్మల్ని చూడగానే ఎంతో ఆదరంగా అభిమానంతో మాట్లాడారు. అతను అక్కడే ఇంజనీరింగ్ చదువుతున్నాడనీ, వాళ్ల నాన్నగారు కూడా అక్కడే ఇంజనీర్‌గా పనిచేస్తున్నారని వాళ్లు మద్రాస్‌లోనే సెటిలయిపోయారని మొదలయిన విషయాలు అతను చెప్పగా తెలిసాయి. మా అందరికీ బిస్కట్స్, టీ ఇచ్చారు. మేం మా దగ్గరున్న పళ్లు వారికి ఇచ్చాం. వారి ఆతిథ్యానికి కృతజ్ఞతలు చెప్పి బయటకొచ్చాం. మమ్మల్ని సాగనంపుతూ అతను బయటి వరకూ వచ్చాడు. నా వైపు చూస్తూ 'ఇల్లు నచ్చిందాండీ' అని అడిగాడు అంతే నాకు చెప్పలేనంత సిగ్గు ముంచుకొచ్చింది.

అదే ఆఖరు, అప్పట్నించి 'ఆ మా మామగారిదేనోయ్' అని అనడం మానేసాను. ఆ సంఘటన తలచుకొన్నప్పుడల్లా బోలెడంత నవ్వుకుంటాను.

—కె. స్వర్ణలత
(రాజమండ్రి)

---

ఆ రాత్రి ఆమె అక్కడే వుంటానని మొండికెయ్యడంతో హోటల్ నుంచి క్యారియర్‌లో భోజనం పట్టుకొచ్చాడు.

చుట్టు పక్కలవాళ్ళు ఏమనుకుంటారోనని అతని మనస్సు పీకుతూనే వుంది.

"అమ్మాయిలతో కులుకుతున్న పోలీసు పురుషోత్తమరావు" అని పేపర్లో పెద్దక్షరాలలో పడుతుందేమోనని భయపడ్డాడు. ఇంట్లోనుంచి బయటకు రావాలంటేనే సిగ్గు పడ్డాడు.

భోజనాలు అయ్యాక చాప, దిండు తీసుకుని గది బయటకెళ్ళి అరుగుమీద పక్క వేసుకున్నాడు.

అర్ధరాత్రి వేళ తనను ఎవ్వరో వాటేసుకున్నట్లనిపించి కళ్ళు తెరిచి చూశాడు.

ఈమకంతో తనను చుట్టుకుపోతున్నది మంజుల.

"సిగ్గులేకుండా బయట అరుగుమీద ఏమిటిది?" అంటూ ఆమెను పక్కకు నెట్టాడు.

ఆమె అహం దెబ్బతిన్నది.

ఏం మాట్లాడకుండా గదిలోకెళ్ళి తలుపు వేసుకుని పడుకుంది.

ఆమెను అనునయించాలనుకున్నాడు ఓ క్షణం.

ఆ పని ఉదయానికి వాయిదా వేసుకున్నాడు.

నిద్రలోకి జారుకున్నాడు మరోక్షణంలో.

* * *

ఉదయంలేచి చూస్తే ఆమె గదిలో లేదు.

పురుషోత్తమరావు గాభరా పడలేదు. ఆమె వాళ్ళ అన్నయ్య వాళ్ళింటికి వెళ్ళివుంటుందనుకున్నాడు.

అతనికి ఏ పని చెయ్య బుద్ధిగావడంలేదు. గదిలో ఎటు చూసినా మంజులరూపం కన్పించసాగింది. ఆ గులాబీ దూరంగా వెళ్ళిపోయినా, ఆ పూవు తావి మాత్రం అతని చుట్టూ పరిభ్రమిస్తూవుంది.

అతని మనస్సులో ప్రేమతరంగాలు ఉవ్వెత్తునలేచాయి.

మల్లగుల్లాలుపడి ఓ నిర్ణయానికి వాచ్చేసేడు.

మంజుల అన్నయ్యకి ఉత్తరం రాశాడు. మంజులను పెళ్ళిచేసుకోవడానికి నిర్ణయించుకున్నానని, పెళ్ళి ఏర్పాట్లు చెయ్యమని ఆ ఉత్తరం సారాంశం.

మంజుల క్కూడా ఉత్తరం రాద్దామనుకున్నాడు గాని సిగ్గు దొంతరలలో ఆ పనికి పూనుకోలేకపోయాడు.

* * *

పదిరోజుల తరువాత మంజుల అన్నయ్య దగ్గరనుంచి పిడుగులాంటి వార్తను మోసుకొచ్చింది వో ఉత్తరం.

వణికే చేతులతో ఉత్తరం చదివాడు పురుషోత్తమరావు.

"గొంగళి పురుగు గారు,

కన్పించినదల్లా తింటూ హాయిగా నిద్రపోండి.

క్షణం, క్షణం చనిపోయే మీ ప్రాణాల్ని జోకొట్టండి.

సీతాకోకచిలుకగా మారి అందమైన రంగుల ప్రపంచంలో ధైర్యంగా తిరగాలని ప్రయత్నించకండి!

మంజుల ఆత్మహత్య చేసుకుంది.

ఎందుకు 'ఆత్మ'ని హత్యచేసిందో మీకు తెలుసు.

నీలాంటి దౌర్భాగ్యుడికి మనసిచ్చి పిచ్చిదయిపోయింది మరో జన్మలో నీలాంటి వాడికి మాత్రం ప్రేమను పంచిపెట్టదు నా బంగారు తల్లి.

ఇట్లు
చంద్రమోహన్"

ఆ ఉత్తరం చదివి జుట్టు పీక్కున్నాడు పురుషోత్తమరావు. తల గోడకేసి బాదుకోబోయాడు.

అంతలో గుర్తు కొచ్చింది తను రాసిన ఉత్తరం గూర్చి.

ఆ ఉత్తరం అందలేదా?

మెదడు అడుగు పొరల్లో 'ఏదో' మెదిలింది.

డ్రాయరు దగ్గరకు పరుగెత్తాడు.

డ్రాయర్లో భద్రంగా వుంది అతను రాసిన ఉత్తరం. ఉత్తరం రాశాడు గాని, పోస్టు చెయ్యడం మర్చిపోయాడు పురుషోత్తముడు.

*